క్లుప్తంగా

మానకొండూర్ పోలీస్ స్టేషన్ తనిఖీ



పూల మొక్క అందజేస్తున్న ఏసీపీ, సీఐ

మానకొండూర్: మానకొండూర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం రాజన్న సిరిసిల్ల జోన్ డీఐజీ రమేశ్ నాయుడు తనిఖీ చేశారు. ముందుగా కరీంనగర్‌రూరల్ ఏసీపీ కరుణాకర్‌రావు, సీఐ రాజ్‌కుమార్, డీఐజీకి పూల మొక్క అందజేసి స్వాగతం పలికారు. పోలీస్ స్టేషన్ పరిసరాలు, కేసులకు సంబంధించిన పలు రికార్డులను పరిశీలించారు. స్టేషన్ పరిధిలో శాంతిభద్రతల గూర్చి పోలీసులను అడిగి తెలుసుకున్నారు.

ఆర్థికసాయం అందజేత



ఆర్థికసాయం అందిస్తున్న అంజయ్య

చిగురుమామిడి: మండలంలోని నవాబుపేట్ గ్రామానికి చెందిన ఎలగందుల రాజవ్వ అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీష్‌కుమార్ దహన సంస్కారాల నిమిత్తం రూ.పది వేలు పంపించగా, మంగళవారం బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మామిడి అంజయ్య, నాయకులతో కలిసి రాజవ్వ కుటుంబ సభ్యులకు నగదు అందించారు. వెంట సర్పంచ్ సుద్దాల ప్రవీణ్‌కుమార్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మంకు శ్రీనివాస్‌రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు పిల్లి వేణు, వార్డు సభ్యులు ఎడేల్లి నీలవ్వ, దామ సదయ్య, పోతరవేని ఆగయ్య, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

తహసీల్దార్‌కు మత్స్యకారుల వినతి



వినతిపత్రం అందిస్తున్న మత్స్యకారులు

శంకరపట్నం: మండలంలోని కాచాపూర్ ఊర చెరువు ఆక్రమణకు గురవుతోందని తహసీల్దార్‌కు గద్దపాక మత్స్యకారులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పూర్వం నుంచి ఊరచెరువులో చేపల పెంపకం చేపడుతున్నామని, ఆక్రమణకు పాల్పడుతున్న అంబటి జైపాల్‌రెడ్డి, వాహనదారులు బాకారపు స్వామి, కుర్ర అశోక్‌లపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో పేర్కొన్నారు. కార్యక్రమంలో సంపత్, కీసర సంపత్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు రవీందర్, శ్రీనివాస్, తదితరులు ఉన్నారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం చేస్తున్న కార్యదర్శులు

జమ్మికుంట: పట్టణంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో మంగళవారం సీఎం కేసీఆర్ చిత్రపటానికి జూనియర్ పంచాయతీ కార్యదర్శులు క్షీరాభిషేకం చేశారు. ప్రభుత్వం సర్వీసు క్రమబద్ధీకరణ ప్రక్రియ ప్రారంభించిన నేపథ్యంలో కార్యదర్శులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ డాక్టర్ శ్రీరాంశ్యామ్, జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షుడు గుడి మనోహర్‌రెడ్డి, సురేష్, శ్రీనివాస్, మధు, సుమలత, శివ, రంజని, సంతోష్, సందీప్ పాల్గొన్నారు.

పరామర్శ

చిగురుమామిడి: మండలంలోని ఓగులాపూర్ మాజీ సర్పంచ్ కోమటిరెడ్డి రాంరెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను మంగళవారం సీపీఐ జాతీయ కౌన్సిల్ సభ్యుడు చాడ వెంకట్‌రెడ్డి పార్టీ నాయకులతో కలిసి పరామర్శించారు. రాంరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. వెంట మాజీ జెడ్పీటీసీ అందెస్వామి, బూడిద సదాశివ, ఇల్లందుల రాజయ్య, రాజిరెడ్డి, ముస్కు మహిపాల్‌రెడ్డి, కుమారస్వామి, లక్ష్మి తదితరులున్నారు.

పనులు పూర్తయ్యేనా..?

- మనఊరు–మనబడి కార్యక్రమానికి మండలంలో 13 స్కూళ్లు ఎంపిక
- ఇప్పటివరకు ఏడు పాఠశాలల్లో మాత్రమే పనులు పూర్తి
- మిగతా స్కూళ్లలో కొనసాగుతున్న పనులు
- వచ్చే నెల 12న పాఠశాలల పునఃప్రారంభం
- అప్పటిలోగా పూర్తి చేయాలని అధికారుల ఆదేశం



మనఊరు-మనబడికి ఎంపికైన బేతిగల్ పాఠశాల

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి ప్రభుత్వం మనఊరు–మనబడి కార్యక్రమానికి శ్రీరారం చుట్టింది. ఇప్పటికే ఇంగ్లిష్ మీడియం బోధనను ప్రవేశ పెట్టగా స్కూళ్లకు మంచి ఆదరణ లభిస్తోంది. ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల సంఖ్యను పెంచేందుకు ప్రైవేట్‌కు ధీటుగా విద్యాభోధన చేస్తున్నారు. అయితే మౌలిక వసతులు లేక ఇబ్బందులు తలెత్తుతున్నాయని ఫిర్యాదులు రావడంతో గతేడాది మే లో మన ఊరు–మనబడి కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టంది. మౌలిక వసతుల కల్పనతో పాటు విద్యారంగాన్ని బలోపేతం చేసేందుకు కార్యక్రమం దోహదపడుతుంది. అయితే ఏడాది గడిచినా ఆయా పాఠశాలల్లో పూర్తి స్థాయిలో పనులు పూర్తి కాలేదు. దీంతో విద్యార్థుల ఆశలు ఆవిరయ్యేలా కనిపిస్తోంది. వచ్చే నెల 12న పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో ఆలోపు పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను అధికారులు ఆదేశించారు. విద్యా సంవత్సరం ప్రారంభంలోపు పనులు పూర్తి చేయాల్సిందేనని హెచ్చరిస్తున్నారు.

వీణవంక: మండలంలో 48 ప్రభుత్వ పాఠశాలలు ఉండగా ఇందులో 13 పాఠశాలలు మనఊరు–మనబడి కార్యక్రమానికి ఎంపికయ్యాయి. ఇప్పటివరకు ఏడు పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయి. మిగిలిన ఆరు పాఠశాలల్లో పనులు నత్తనడకన జరుగుతున్నాయి. అయితే పనులు చేస్తున్నా నిధులు సక్రమంగా రావడంలేదని గుత్తేదారులు ఆరోపిస్తున్నారు. బేతిగల్ గ్రామంలో ఉపసర్పంచ్ చొప్పరి తిరుపతి, మాసాడి మాదవరావు ప్రత్యేక చొరవ తీసుకొని గతేడాది అక్టోబర్ లోనే పనులు పూర్తి చేశారు. ఇరవై రోజుల్లైతే పాఠశాలలు పునఃప్రారంభం కానుండటంతో అధికారులు దృష్టి సారించారు. పనులు సకాలంలో పూర్తి చేయాలని ఎట్టి పరిస్థితుల్లో ఊపేక్షించేది లేదని అధికారులు అంటున్నారు.

• మెరుగైన ఫలితాలు

పాఠశాలల్లో ప్రభుత్వం ఇంగ్లిష్ మీడియం ప్రవేశ పెట్టింది. దీంతో గతంలో కంటే మెరుగైన ఫలితాలు కన్పిస్తున్నాయి. మనఊరు మనబడి కార్యక్రమం క్షేత్రస్థాయిలో సక్రమంగా అమలుకావడం లేదనే ఆరోపణలు ఉన్నాయి.

• చేపట్టనున్న పనులు..

మరుగుదొడ్లకు నీటి సౌకర్యం కల్పించడం, ఫర్నీచర్, విద్యుదీకరణ, మంచినీటి వసతి, గ్రీన్ చాక్ బోర్డులు, పెయింటింగ్ తదితర పలు పనులు కార్యక్రమం పరిధిలోకి రానున్నాయి. సర్వశిక్ష అభియాన్, ఉపాధిహామీ, జిల్లా పరిషత్, గ్రామ పంచాయతీ, నాబార్డు నుంచి నిధులు సమీకరిస్తారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు త్వరగా పనులు పూర్తయ్యేలా చొరవ తీసుకోవాలని విద్యార్థుల తల్లిండ్రుడలు కోరుతున్నారు. ఈ విషయంపై ఎంఈవో విడపు శ్రీనివాస్‌ను వివరణ కోరగా ఎంపిక చేసిన పాఠశాలల్లో పనులు పూర్తి చేసి పాఠశాలలు పునఃప్రారంభం అయ్యే నాటికి పూర్తి చేయాలని ఆదేశించామని తెలిపారు.

అధికారులు పర్యవేక్షించాలి



పాఠశాలల్లో చేపడుతున్న మౌలిక వసతుల పనులను అధికారులు పర్యవేక్షించాలి. ఇరవై రోజుల్లో విద్యా సంవత్సరం ప్రారంభం కానుంది. పనులు పూర్తి చేస్తే విద్యార్థులకు ఇబ్బందులు తొలగుతాయి. సక్రమంగా పనులు చేపట్టడం లేదని గతంలో అధికారుల దృష్టికి తీసుకెళ్లాం. ఇప్పటికైనా సకాలంలో పనులు పూర్తి చేసేలా అధికారులు చర్యలు చేపట్టాలి.

– మడుగూరి సమ్మిరెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి

కల్యాణలక్ష్మి చెక్కులు పంపిణీ



చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రవిశంకర్

రామడుగు: మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం చొప్పదండి ఎమ్మెల్యే సుంకె రవిశంకర్ మండలంలోని పలు గ్రామాలకు చెందిన 66 మంది లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. అనంతరం మాట్లాడుతూ.. ప్రభుత్వం పేదల సంక్షేమం ధ్యేయంగా పనిచేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుపతి, బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు జితేందర్‌రెడ్డి, తహసీల్దార్ రాజుకుమార్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు శుక్రుద్దీన్, అజయ్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి, నాయకులు మహేందర్‌రెడ్డి, లక్ష్మణ్, రాజమల్లు, వెంకట్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, మల్లేశం, అర్జున్, పాపిరెడ్డి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మండలంలోని కిష్టాపూర్ గ్రామానికి చెందిన గోపాల్‌రావుపేట మార్కెట్ కమి టీ డైరెక్టర్ కొడిమ్యాల రాజేశం శస్త్రచికిత్స తర్వాత ఇంటికి రాగా మంగళవారం ఎమ్మెల్యే పరామర్శించారు. సర్పంచ్ జంగిలి శ్రీలతరాజమౌళి, నాయకులు అనిల్, మునీందర్, పాపిరెడ్డి, సురేష్, శంకర్ పాల్గొన్నారు.

గంగాధర: తెలంగాణ ఆవిర్భావ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని ఎమ్మెల్యే అధికారులకు సూచించారు. మండలంలోని బూర్గుపల్లి గ్రామంలో మంగళవారం నియోజకవర్గంలోని ఆరు మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఉత్సవాలు నిర్వహించాలన్నారు. మినీ డైయిరీ ఫాంల గూర్చి చర్చించారు. 58, 59 జీవో పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు.

హరితహారంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి



నర్సరీలో మొక్కలను పరిశీలిస్తున్న విజయ్‌రావు

హుజూరాబాద్‌రూరల్: హరితహారంపై అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కమిషనర్ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ డైరెక్టర్ ఎస్ఎన్ విజయ్‌రావు అన్నారు. మంగళవారం మండలంలోని కనుకులగిద్దె, సింగాపూర్ గ్రామాలను సందర్శించారు. సింగాపూర్ గ్రామ శివారులోని రాక్షసగుళ్ల ప్రాంతంలో నాటిన మొక్కలను పరిశీలించారు. అనంతరం కనుకులగిద్దె గ్రామంలోని వైకుంఠధామం, నర్సరీలను పరిశీలించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడారు. గ్రామాలాభివృద్ధికి ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని, నూతన పంచాయతీ రాజ్ చట్టానికి లోబడి అధికారులు పనిచేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో విజయలక్ష్మి, సర్పంచలు, ఎంపీటీసీలు, గ్రామపంచాయతీ కార్యదర్శులు తదితరులు ఉన్నారు.

మట్టి తొలగించాలి

గన్నేరువరం: ఆలయం నిర్మాణం పేరుతో మాదాపూర్ గ్రామ చెరువులోకి తరలించిన మట్టిని అధికారులు తొలగించాలని అఖిల పక్షం నాయకులు కొమ్మెర రవీందర్‌రెడ్డి, సంపతి ఉదయ్‌లు కోరారు. మంగళవారం చెరువు వద్ద మాట్లాడారు. ఆలయం పేరుతో స్థానిక బీఆర్‌ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు చెరువును కబ్జా చేస్తున్నారని కోర్టుకు వెళ్లామని తెలిపారు. చెరువులో సుమారు మూడు వేల ట్రాక్టర్ల వరకు పోసిన మట్టిని తొలగించాలని కోర్టు ఆదేశించిన అమలు చేయడం లేదన్నారు. సీఎం కేసీఆర్ చెరువులను కాపాడాలంటుంటే స్థానిక నాయకులు కబ్జా చేస్తున్నారని, అడ్డుకుంటే బెదిరిస్తున్నారని ఆరోపించారు. ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ దీనిపై చొరవ తీసుకోవాలన్నారు. మట్టిని తొలగించకుంటే ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సమావేశంలో మార్గమ మల్లేశం, కళ్లెం మల్లారెడ్డి, గంగాధర తిరుపతి, మార్గం బాలయ్య, నూనె మల్లారెడ్డి, స్వామి ఉన్నారు.

శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ పరిశీలన



హుజూరాబాద్: పారిశుధ్య పనులను పరిశీలిస్తున్న కమిషనర్ సమ్మయ్య

చొప్పదండి: పట్టణ ప్రజలు ఇంటి పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, మున్సిపల్ సిబ్బందికి సహకరించి, పారిశుధ్య కార్యక్రమాలను విజయవంతం చేయాలని మున్సిపల్ కమిషనర్ శాంతికుమార్ కోరారు. మంగళవారం పట్టణంలోని ఐదు, ఆరో వార్డుల్లో శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌ను పరిశీలించారు. కార్యక్రమంలో మేనేజర్ ప్రశాంత్ కుమార్, కౌన్సిలర్లు బిజిలి అనిత, వడ్లూరి గంగరాజు, అధికారులు ఎ. అంజయ్య, పి. రవీందర్, కె. శ్రీధర్‌రెడ్డి, రాజయ్య, కొమురయ్య, బాబర్ అలీ, మల్లారపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

మానకొండూర్: మండలంలోని గంగిపల్లి, గట్టుదుద్దెనపల్లి గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు బాగున్నాయని, గ్రామీణాభివృద్ధిశాఖ రాష్ట్ర సహాయ సంచాలకులు విజయరావు అన్నారు. స్వచ్ఛ సర్వేక్షణ్ శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సోమవారం గ్రామాలను సందర్శించారు. క్రీడా ప్రాంగణం, నర్సరీ, వైకుంఠధామాలు, సెగ్రిగేషన్ షెడ్డు వినియోగం, మురుగునీటి నిర్వహణ, పారిశుధ్యం పరిశీలించారు. రహదారుల వెంట మరిన్ని మొక్కలు పెంచేలా చూడాలన్నారు. గంగిపల్లిలో వైకుంఠరథం ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని ప్రశంసించారు. వెంట ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, డీఎల్‌పీవో హరికిషన్, స్వచ్ఛభారత్ కోఆర్డినేటర్ రమేష్, ఎంపీవో రాజేశ్వరరావు, సర్పంచ్ మాశంశాలిని, యూనిసెఫ్ క్లస్టర్ ఫెసిలిటేటర్ కల్యాణి, కార్యదర్శి జయరాజ్ ఉన్నారు.

హుజూరాబాద్: పట్టణంలోని ప్రతి వార్డులో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం సక్రమంగా నిర్వహించి హుజూరాబాద్‌నుపారిశుధ్యంలో ఆదర్శంగా నిలపాలని మున్సిపల్ కమిషనర్ సల్వాది సమ్మయ్య అన్నారు. మంగళవారం పట్టణంలోని 3, 4, 9, 14, 18, 19, 24, 29 వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య నిర్వహణ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. వార్డుల్లో నిరంతరం పారిశుధ్య పనులు కొనసాగాలన్నారు. 21, 28 వార్డుల్లో ఆర్‌ఆర్‌ఆర్ సెంటర్ ఏర్పాటు చేశారు. త్రిబుల్ ఆర్ పనిచేసే విధానాన్ని కమిషనర్ వివరించారు. హరితహారం ఇన్‌చార్జి వినయ్‌కుమార్, కౌన్సిలర్లు ముక్కపల్లి కుమార్‌యాదవ్, ప్రతాప మంజుల, శానిటరీ హెల్త్ ఇన్‌స్పెక్టర్ కిషన్‌రావు మెప్మా ఆర్‌పీలు, సీఎల్‌ఆర్పీలు, శానిటరీ జవాన్లు, పారిశుధ్య కార్మికులు పాల్గొన్నారు.

సమాచారం

నేడు విత్తన మేళా

గన్నేరువరం: కరీంనగర్‌లోని పద్మనగర్ వ్యవసాయ పరిశోధన స్థానంలో బుధవారం విత్తన మేళా సదస్సు నిర్వహించనున్నామని వ్యవసాయశాఖ అధికారి కిరణ్మయి, ఏఈవో అనూష తెలిపారు. పరిశోధన స్థానం నుంచి విడుదలైన మొక్కజొన్న సంకర రకాలకు సంబంధించిన నాణ్యమైన విత్తనాలను విక్రయానికి అందుబాటులో ఉంచడంతో పాటు వివిధ పంటల సమగ్ర సమాచారంపై శాస్త్రవేత్తలు అవగాహన కల్పిస్తారని, ఆసక్తి గల రైతులు ఉదయం 10 గంటల వరకు వ్యవసాయ పరిశోధన స్థానంలో అందుబాటులో ఉండాలని కోరారు.

విజయవంతం చేయాలి

గన్నేరువరం: మండల కేంద్రంలో 25న బీఆర్‌ఎస్ యువజన ప్రతినిధుల సమావేశం నిర్వహించనున్నామని మెరుగు రాము, బత్తిని రవీందర్, మంగరాపు సాయిపటేల్ తెలిపారు. మంగళవారం సమావేశానికి సంబంధించి ఏర్పాట్లు ప్రారంభించామని, పార్టీ యువజన విభాగం నియోజకవర్గ అధ్యక్షుడు గూడూరి సురేశ్ హాజరవుతారని, మండలంలోని యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వంశీ, శేఖ ర్, ప్రశాంత్‌గౌడ్, అన్వేశ్, రాజు, శివ పాల్గొన్నారు.

25న ఈజీఎస్ చట్టం రక్షణపై సదస్సు

శంకరపట్నం: హైదరాబాద్‌లో 25న ఈజీఎస్ చట్టం రక్షణపై జరిగే సదస్సును విజయవంతం చేయాలని వ్యవసాయకార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి వర్ల రాజు కోరారు. మండలంలోని లింగాపూర్ గ్రామంలో ఉపాధిహామీ కూలీలతో మంగళవారం సమావేశం నిర్వహించారు. పని ప్రదేశంలో కూలీలకు తాగునీరు, మెడికల్ కిట్, టెంట్లు లేవని, గ్రామానికి ఐదుకిలోమీటర్ల దూరంలో కాలువ పూడికతీత పనులు చేయిస్తున్నారని, రవాణా సౌకర్యం కల్పించకపోవడం, ఎండలో పనులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సదస్సుకు భారీగా తరలిరావాలని సూచించారు.

ఆయిల్‌పామ్ సాగుపై అవగాహన

శంకరపట్నం: మండలంలోని కేశవపట్నం, తాడికల్ రైతు వేదికల్లో మంగళవారం ఆయిల్‌పామ్ సాగుపై వ్యవసాయశాఖ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. వరి సాగుతో చీడపీడలు సోకి దిగుబడి తగ్గుతుందని ఏవో శ్రీనివాస్ వివరించారు. 30 ఏళ్ల వరకు దిగుబడి అందించే ఆయిల్‌పామ్ సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఏఈవోలు శైలజ , లక్ష్మిప్రసూన, రైతుబంధు సమితి జిల్లా సభ్యుడు తిరుపతిరెడ్డి, కోఆర్డినేటర్లు వీరాస్వామి, రవి, మల్లేశం, సంపత్, సంతోష్, మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు.

రైతులకు అందుబాటులో జీలుగ విత్తనాలు



ఇల్లందకుంటలో జీలుగ విత్తనాలు తీసుకుంటున్న రైతులు

ఇల్లందకుంట: మండలంలోని మల్యాల ప్యాక్స్, ఇల్లందకుంట డీసీఎంఎస్ కేంద్రాల్లో సబ్సిడీపై జీలుగ విత్తనాలు రైతులకు అందుబాటులో ఉన్నాయని వ్యవసాయశాఖ అధికారిని గుర్రం రజిత తెలిపారు. ఆసక్తి గల రైతులు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఇల్లందకుంటలో మంగళవారం సబ్సిడీపై జీలుగు విత్తనాలు పంపిణీలో పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు కంది దిలీప్‌రెడ్డి, మొగిలి, కందాల కొంరెల్లి, నాయకులు మహేందర్, నాగన్న, ఏఈవోలు తిరుపతి, రాకేశ్, రైతులు పాల్గొన్నారు.

మెట్‌పల్లిలో టాస్క్‌ఫోర్స్ తనిఖీలు



తనిఖీ చేస్తున్న టాస్క్‌ఫోర్స్ ఎస్సై, ఏవో

శంకరపట్నం: శంకరపట్నం మండలం మెట్‌పల్లి గ్రామంలో మంగళవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు చేశారు. గ్రామానికి చెందిన జంగోని రమేశ్ ఇంట్లో 210 క్వింటాళ్ల సీడ్ మక్కల బస్తాలు నిల్వ ఉన్నాయని గుర్తించారు. సీడ్ కంపెనీకి సంబంధించి పత్రాలు, రైతుల వివరాలు, ఆర్గనైజర్ లైసెన్స్ వివరాలు అందించాలని టాస్క్‌ఫోర్స్ ఎస్సై రాజు, ఏవో శ్రీనివాస్ సీడ్ మక్కలు నిల్వ చేసిన రమేశ్‌ను ఆదేశించారు. అప్పటి వరకు మక్కల బస్తాలు తరలించొద్దని సూచించారు.

నకిలీ విత్తనాలు, ఎరువులు అమ్మితే చర్యలు

సైదాపూర్: నకిలీ ఎరువులు, విత్తనాలు, పురుగుమందులు అమ్మితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి వైదేహి, ఎస్సై ఆరోగ్యం అన్నారు. సైదాపూర్ రైతు వేదికలో నకిలీ విత్తనాలు విక్రయిస్తే చెపట్టే చర్యలపై ఎరువులు, విత్తనాల డీలర్లకు అవగాహన కల్పించారు.

'కంటి వెలుగు'ను సద్వినియోగం చేసుకోవాలి



కంటి వెలుగు-శిబిరాన్ని ప్రారంభిస్తున్న మున్సిపల్ చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కంటి వెలుగు శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధి కొత్తపల్లి 19వ వార్డులో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ దేశిని స్వప్నకోటి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. సీఎం కేసీఆర్ అంధత్వం లేని సమాజ నిర్మాణం కోసం పథకాన్నిఅమలు చేస్తున్నరని అన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, డాక్టర్ సనా జవేరియా, నాయకులు దేశిని సదానందం, ఎలగందుల శ్రీహరి, వైద్య సిబ్బంది రత్నాకర్, శంకర్‌రెడ్డి, ఏఎన్‌ఎంలు వాణిశ్రీ, కవిత, ఆశా కార్యకర్తలు, సీఎల్ ఆర్‌పీలు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను నెరవేర్చాలి



మాట్లాడుతున్న అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి

సైదాపూర్: మోసపూరిత హామీలతో రెండుసార్లు అధికారంలోకి వచ్చిన బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని, అన్ని వర్గాల ప్రజలను నట్టేట ముంచిన కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించాలని హుస్నాబాద్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి అల్గిరెడ్డి ప్రవీణ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని వెన్నంపల్లిలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరించి, ఇంటింటికి కాంగ్రెస్ కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమంలో డీసీసీ అధికార ప్రతినిధి మేకల రవీందర్, నాయకులు కొండల్ రెడ్డి, మల్లయ్య తదితరులు ఉన్నారు.

సైనిక్ స్కూల్‌కు విద్యార్థి ఎంపిక



సాయిశ్రీరాజ్‌ను అభినందిస్తున్న పేరెంట్స్

గన్నేరువరం: మండలంలోని పారువెల్ల గ్రామానికి చెందిన అలువాల సాయిశ్రీరాజ్ సైనిక్ స్కూల్‌కు ఎంపికయ్యాడు. అలువాల కోటి, జ్యోతి దంపతుల చిన్న కుమారుడు సాయిశ్రీరాజ్ రాజన్నసిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలకేంద్రంలోని ఓ స్కూల్‌లో ఐదో తరగతి పూర్తి చేశాడు. దేశ వ్యాప్తంగా సైనిల్ స్కూల్‌లో ప్రవేశాల కోసం జనవరి 8న పరీక్ష నిర్వహించగా ఫిబ్రవరి 25న ఫలితాలు వెల్లడయ్యాయి. తదుపరి అడ్మిషన్ పక్రియలో భాగంగా ఈ నెల 21న ఆన్‌లైన్‌లో నిర్వహించిన నాల్గో విడుత కౌన్సిలింగ్‌లో పాల్గొనగా ఉత్తరప్రదేశ్‌లోని సైనిల్ స్కూల్‌కు ఎంపికయ్యాడని మంగళవారం తెలిపారు. తండ్రి అలువాల కోటి తిమ్మాపూర్ మండలంలోని నుస్తులాపూర్ సహకార సంఘం చైర్మన్‌గా వ్యవహరించారు. సైనిక్ స్కూల్‌కు ఎంపికవ్వడంపట్ల తల్లిదండ్రులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆధ్యాత్మికం | కొత్తగట్టులో ఎల్లమ్మ జాతర



ఎల్లమ్మతల్లిని దర్శించుకుంటున్న కృష్ణారెడ్డి



అమ్మవారి సన్నిధిలో జీవీ రామకృష్ణారావు



జోగు కార్యక్రమంలో గౌడ కులస్తులు

శంకరపట్నం: మండలంలోని కొత్తగట్టు గ్రామంలో మంగళవారం ఎల్లమ్మజాతర నిర్వహించారు. బీజేపీ, బీఆర్‌ఎస్ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, జీవీ రామకృష్ణారావు, జెడ్పీటీసీ శ్రీనవాస్‌రెడ్డి అమ్మవారిని వేర్వేరుగా దర్శించుకున్నారు. అనంతరం వీరిని గౌడ సంఘం నాయకులు సన్మానించారు.

వైభవంగా జోగు కార్యక్రమం

జమ్మికుంట: మున్సిపల్ పరిధి ధర్మారంలో గ్రామంలో శ్రీరేణుకా ఎల్లమ్మతల్లి ఆలయ వార్షికోత్సవంలో భాగంగా మంగళవారం జోగు కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. గౌడ కులస్తుల గడపగడపకు వెళ్లి జోగు కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ బొంగోని వీరన్న, బుర్ర సంపత్‌గౌడ్, మల్లికార్జున్, పొన్నం వెంకట్‌రమణ, బొంగోని శ్రీనివాస్, మండ ఎల్లయ్య, గుర్రపు తిరుపతి, పైడిపల్లి పెద్ద భీమన్న, గౌడ శెట్టి పూజారులు పాల్గొన్నారు.

పట్టణ అభివృద్ధికి కృషి

- మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు



మాట్లాడుతున్న చైర్మన్ రాజేశ్వర్‌రావు

జమ్మికుంట: పట్టణ అభివృద్ధికి కృషి చేస్తామని మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపెల్లి రాజేశ్వర్‌రావు అన్నారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలో సర్వసభ్య సమావేశంలో మాట్లాడారు. ఈ సందర్భంగా పట్టణంలోని పలు అభివృద్ధి పనులు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు, బిల్లుల చెల్లింపులు తదితర అంశాలపై కౌన్సిల్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిందని వివరించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్, వైస్ చైర్‌పర్సన్ దేశినిస్వప్నకోటి, మేనేజర్ భూపాల్ రెడ్డి, ఏఈ చంద్రకళ, కౌన్సిలర్లు, సిబ్బంది పాల్గొన్నారు.